అవిశ్వాస తీర్మానానికి సభ్యులు హాజరుకాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

స్టేషన్‌ఘన్‌పూర్ ఎంపీపీపై వీగిన అవిశ్వాసం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 10 : స్టేషన్ ఘన్‌పూర్ ఎంపీపీ కందుల రేఖాగట్టయ్యపై అవిశ్వాసం కోరుతూ గత నెల 16న తొమ్మిది మంది ఎంపీటీసీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. దీనికి సంబంధించిన వివరాలను ఆర్డీవో రామ్మూర్తి బుధవారం విలేకరులకు తెలిపారు. మండలంలో 15 మంది ఎంపీటీసీలు ఉండగా, వీరిలో తొమ్మిది మంది ఎంపీపీ కందుల రేఖా గట్టయ్యపై అవిశ్వాస తీర్మానం కోరుతూ దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం 11నుంచి 12 గంటల వరకు మండల పరిషత్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం కోసం ఎంపీడీవో శ్రీధర్‌స్వామి మండల సమావేశం ఏర్పాటు చేశారు. అయితే ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ఆర్డీవో రామ్మూర్తి తెలిపారు.

'ప్రజాపాలన' దరఖాస్తుల ఆన్‌లైన్ పరిశీలన

బచ్చన్నపేట, జనవరి 10 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రకియను బుధవారం అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు నిబద్ధతతో పని చేయాలన్నారు. డాటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, తహసీల్దార్ విశాలాక్షి, డీఎవో వినోద్‌కుమార్, ఎంపీడీవో రఘురామకృష్ణ, మండల ప్రత్యేకాధికారులు ఇస్మాయిల్, బాలకృష్ణ ఉన్నారు.

ఘనంగా సోమేశ్వరస్వామి మాస కల్యాణం

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పాలకుర్తి, జనవరి10: మండల కేంద్రంలోని స్వయంభూ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వామివారి మాస కల్యాణం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో మేళతాళాల మధ్య సోమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మృతుడి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సాయం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 10 : మండలంలోని చాగల్లుకు చెందిన మారేడుపాక రమేశ్ తండ్రి చక్రపాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో రమేశ్ బాల్య స్నేహితులు, 2002-2003 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు బుధవారం రూ.34 వేల సాయం అందించారు. స్నేహం అంటే సంతోషాలను మాత్రమే పంచుకోవడం కాదని, కష్టాల్లో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలువాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనకం అశోక్, సొదరపల్లి సంపత్‌రాజ్, అరకాల సతీశ్, దోమల రమేశ్, వడ్లకొండ ప్రదీప్, శ్యామల అశోక్, అన్నెపు సమ్మయ్య, రామ్మూర్తి, శాగ నరేశ్, బూర్ల కుమార్, చేవెళ్లి రమేశ్, ముప్పిడి వెంకటేశ్, చేపూరి రాజు, చొప్పరి రమేశ్, కాసాని రాజు, కనకసేన తదితరులు పాల్గొన్నారు.

'కల్లుగీత కార్మికులకు బైక్‌లు ఇవ్వాలి'

లింగాలఘనపురం, జనవరి 10 : కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీల అమలుతో పాటు కల్లుగీత కార్మికులకు బైక్‌లు ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. వెంకటమల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. వీరి సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బసవగాని మహేందర్, వడ్లకొండ వెంకటేశ్, చిన్నస్వామి, ఆంజనేయులు, రాజు, తిరుపతి, సత్యనారాయణ, సమ్మయ్య, వసంత్, మల్లేశ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కడియం కావ్య

మృతుడి కుటుంబానికి కడియం కావ్య పరామర్శ

రఘునాథపల్లి, జనవరి 10 : మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన ఓ ఛానల్ రిపోర్టర్ రాసమల్ల యాకస్వామి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య బుధవారం మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆమె వెంట నాయకులు రాసమల్ల కొమురయ్య, మాజీ సర్పంచ్ పెద్దగోని ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★GNM Nurses, Duty Doctors & OT Assts. Cont: GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. Time: 12 to 2pm.

NTW-0334

CHANGE OF NAME

I, the under signed RECQUIN JOHNSON (New Name) previously called REQUINE ROPSON JOHNSON (Old Name) and Residing at H.No. 25-6-123/1, Bapuji Nagar, Kazipet (Mdl), Hanumakonda Dist - 506003. T.S., India and solemnly declare.

CHANGE OF NAME

I, the under signed SAMATHA JOHNSON (New Name) previously called JOHNSON SAMATHA MANORANJINI (Old Name) and Residing at H.No. 25-6-123/1, Bapuji Nagar, Kazipet (Mdl), Hanumakonda Dist - 506003. T.S., India and solemnly declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618 9182777213

WARANAGAL 9182777556 9182777557 9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565



బచ్చన్నపేటలో నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞతా సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సభకు హాజరైన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి
- కాంగ్రెస్ బెదిరింపులకు ఎవరూ భయపడరు
- కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా..
- బీఆర్ఎస్ కృతజ్ఞతా సభలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, జనవరి 10 : నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ విజయం కార్యకర్తలకే అంకితమని, అందరి సహకారంతోనే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందానని పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్స్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి అధ్యక్షతన కృతజ్ఞతా సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నియోజకవర్గంలోని 131 గ్రామాలకుగాను 120 గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధిక్యత ప్రదర్శించిందన్నారు. కార్యకర్తలు, నాయకుల కృషికి ఫలితం దక్కిందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా ముందుకు సాగుతానని పల్లా స్పష్టం చేశారు. నీలిమ దవాఖానలో ఇప్పటికే ఒక్క బచ్చన్నపేట మండలం నుంచి 130 మందికి పైగా వివిధ రకాల వ్యాధులతో వచ్చిన వారికి రూ.22 లక్షల ఖర్చుతో ఉచితంగా వైద్యం అందించామని వెల్లడించారు. తాను ఐదేళ్లు నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు అందిస్తానన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులపై విజిలెన్స్ అధికారులతో తనిఖీలు చేయించి అక్రమంగా కేసులు పెడుతూ బెదిరింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే పలుచోట్ల బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు అక్రమ కేసులు బనాయించారని ఆయన వివరించారు. ప్రొటోకాల్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. మంత్రి స్థాయిలో ఉన్నవారు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై ప్రజల్లో ఇప్పటికీ పూర్తి విశ్వాసం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు పనిచేస్తున్న ఉద్యమకారులు ఎప్పటికీ పార్టీ మారరని స్పష్టం చేశారు. కేవలం అవకాశ వాదులు మాత్రమే పార్టీలు మారుతారని పల్లా పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకంలో బ్యాంకుల్లో రూ.7500 కోట్లు నిల్వ ఉంచినా నేటికీ రైతులందరికీ పంట సాయం అందలేదని తెలిపారు.

కేసీఆర్ పాలనలోనే బీడు భూములకు సాగునీరు

కేసీఆర్ పాలనలోనే తెలంగాణ సస్యశ్యామలం అయ్యిందని, చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గుర్తు చేశారు. దీంతో పుష్కలంగా పంటలు పండి దేశానికి అన్నం పెట్టేస్థాయికి రాష్ట్రం ఎదిగిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేసి బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. ప్రతి గ్రామానికి వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. శాసనసభ్యుడిగా తన నెల జీతం కూడా ప్రజల అవసరాలకు ఖర్చు చేస్తానన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, సర్పంచ్‌ల ఫోరం, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీశ్‌రెడ్డి, దూడల కనకయ్య, వైస్ ఎంపీపీ అనిల్‌రెడ్డి, సర్పంచ్‌లు మల్లారెడ్డి, స్వామి, మధు, ఎంపీటీసీలు వేణుగోపాల్, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మద్దికుంట రాధ, నాయకులు లక్ష్మణ్, నీల రమేశ్, ఫిరోజ్, కిష్టయ్య, సి ద్ధారెడ్డి, నర్సిరెడ్డి , కొండి వెంకట్‌రెడ్డి, గుర్రపు బాలరాజు, నరేందర్, బాలచందర్ పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

తెలంగాణ భవన్‌కు వెళ్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి, బీఆర్ఎస్ శ్రేణులు

దేవరుప్పుల, జనవరి 10 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. దీనికి మండలం నుంచి పార్టీ ముఖ్య నాయకులు తరలివెళ్లారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపు మేరకు పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు తీగల దయాకర్,చింత రవి, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్ నేతృత్వంలో నాయకులు తరలివెళ్లారు. వీరిలో మండల నాయకులు వీరారెడ్డి దామోదర్‌రెడ్డి, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, ఏల సుందర్, కొత్త జలేందర్‌రెడ్డి, కుతాటి నర్సింహులు, జోగు సోమనర్సయ్య, సుడిగెల హనుమంతు, బానోత్ నవీన్‌నాయక్, శీల తిరుమలేశ్, సోమిరెడ్డి, మహ్మద్ జాకీర్, గండిపల్లి యాకయ్య, జోగు ప్రదీప్, ఉప్పుల సాంబ్రూట్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఎల్ వోసీల అందజేత

ఎల్‌వోసీలను అందిస్తున్న ఎంపీపీ గోవర్ధన్, నాయకులు

నర్మెట, జనవరి 10 : మండలంలోని నర్మెట, హన్మంతాపూర్, ఇసుకబాయితండా గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ముగ్గురికి రూ.మూడు లక్షల ఎల్‌వోసీలను ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, బీఆర్ఎస్ మండల నాయకులు బుధవారం అందించారు. ప్రజ్ఞాపురం యాదగిరి, మూల బిందు, బానోత్ భగవాన్‌కు దవాఖానలో వైద్యం ఖర్చుల కోసం స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన పల్లా సీఎం సహాయ నిధి నుంచి ముగ్గురికి రూ.లక్ష చొప్పున ఎల్‌వోసీలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, మచ్చుపహాడ్ ఎంపీటీసీ బానోత్ లలిత సోమ్లానాయక్, సర్పంచ్‌లు పగడాల విజయానర్సయ్య, బానోత్ అనితా మంగనీయా, ముప్పిడి విజయాప్రతాప్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నక్కల రవి, ధరావత్ లాలు, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఎలబోయిన నరేశ్, నాయకులు గుడికందుల నరహరి, బానోత్ లాలు, మూల కిరణ్, హెండిగ సంపత్, బానోత్ రాజు, రాయారపు భాను, పన్నీరు. అరవింద్, మూల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఎల్ వోసీ అందజేత

జనగామ చౌరస్తా : జనగామ పట్టణం ధర్మకంచ ఏరియాకు చెందిన నాగిండ్ల హేమలత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతోంది. ఈ నేపథ్యంలో వైద్య ఖర్చులకు డబ్బు లేకపోవడంతో బాధితురాలి కుటుంబ సభ్యులు ఇటీవల స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆశ్రయించారు. దీనిపై స్పందించిన పల్లా బాధితురాలికి రూ.1.50 లక్షలను సీఎంఆర్ఎఫ్‌లో మంజూరు చేయించి ఎల్వోసీని బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో హేమలతతో పాటు ఆమె కుటుంబ సభ్యులు పల్లాకు కృతజ్ఞతలు తెలిపారు.

మత్తు పదార్థాలపై పోలీసుల ఆరా ..

స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లిలోని షాపుల్లో తనిఖీ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 10 : స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లిలో ఏసీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో కిరాణ, వివిధ వర్తక దుకాణాల్లో బుధవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా కిరాణ షాపులు, పూల దుకాణాలు, పాన్‌షాపులతోపాటు పలు షాపుల్లో మత్తు పదార్థాల అమ్మకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌ను గంజాయి రహితంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్ అమ్మినా, కొనుగోలు చేసినా, వినియోగించినా చట్టప్రకారం నేరమన్నారు. వీటికి బానిసైన వారు తమను సంప్రదిస్తే డి అడిక్ట్ సెంటర్‌కు తరలించి మాన్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి సీఐలు సట్ల రాజు, శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, రఘునాథపల్లి, లింగాలఘనపురం ఎస్సైలు నాగరాజు, వినయ్‌కుమార్, రఘుపతి, ప్రవీణ్ పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

నర్మెట, జనవరి 10 : మండల కేంద్రానికి చెందిన ప్రజ్ఞాపురం లక్ష్మయ్య, వంగ శశిరేఖ మృతిచెందగా వారి కుటుంబసభ్యులను బుధవారం డీసీసీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు 50కిలోల చొప్పున బియ్యం అందించారు. నర్మెట సొసైటీ సీఈవో కొన్నె వెంకటయ్య తల్లి మృతి చెందడంతో ఆయన్ను పరామర్శించారు. ఓబీసీసెల్ మండల అధ్యక్షుడు బండి అశోక్, గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ, యూత్ మండల కోఅర్డినేటర్ ప్రజ్ఞాపురం శ్రీధర్, ఉపాధ్యక్షుడు గడ్డం మహేశ్, నాయకులు ముద్దం గట్టయ్య, గోపగోని నరేశ్, పాతూరి కరుణాకర్ పాల్గొన్నారు.

రైస్‌మిల్లును పరిశీలిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

రఘునాథపల్లి, జనవరి 10 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా రైసుమిల్లుల యజమానులు సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. మండలంలోని ఖిలాషాపురం రైస్‌మిల్లును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లులోని రికార్డులను పరిశీలించి యాసంగి బియ్యం సేకరణపై మిల్లు యజమానితో మాట్లాడారు. లక్ష్యానికనుగుణంగా బియ్యం సరఫరా చేయాలని కోరారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్‌ను తనిఖీ చేశారు. డేటా వివరాల నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆపరేటర్లను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్‌వో రోజారాణి, విజయ డెయిరీ స్పెషల్ ఆఫీసర్ ధన్‌రాజ్, ఎంపీడీవో హసీం, డీటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి

పాలకుర్తి, జనవరి 10 : వీధి కుక్కల దాడిలో 30గొర్రెలు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో బుధవారం తెల్లవారుజామున జరిగింది. మండల కేంద్రానికి చెందిన అంబోతు రవికి చెందిన గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేయడంతో 30జీవాలు మృతి చెందాయి. మరో 10 గొర్రెలు గాయపడ్డాయి. దీంతో రూ.3లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన చెందాడు. గొర్రెల పెంపకంతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నట్లు రవి తెలిపారు. గొర్రెల మృతితో ఉపాధి కోల్పోయానని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

నర్సయ్య (ఫైల్)

తరిగొప్పుల, జనవరి 10 : మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ తెలిపిన ప్రకారం.. తరిగొప్పుల శివారు కనీలకుంట్లకు చెందిన కలకుంట్ల నర్సయ్య(56) మంగళవారం సాయంత్రం జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లాడు. ఈ క్రమంలో తన తండ్రి అనారోగ్యానికి కలకుంట్ల నర్సయ్య కారణమని ఆరోపిస్తూ తుపాకుల శ్రీకాంత్, తుపాకుల సాంబరాజు దూషించారు. దీంతో మనస్తాపానికి గురైన నర్సయ్య అదే రోజు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అభయహస్తం @ 1,78,843

- జిల్లాలోని 12 మండలాల నుంచి భారీగా దరఖాస్తులు
- రేషన్‌కార్డులు, ఇతర సమస్యలపై 30,066
- కొనసాగుతున్న 'ప్రజాపాలన' డాటా ఎంట్రీ

జనగామలోని 'ప్రజాపాలన' డాటా ఆన్‌లైన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

జనగామ చౌరస్తా/స్టేషన్‌ఘన్‌పూర్; జనవరి 10 : 'ప్రజాపాలన'లో ఆరు గ్యారెంటీల పథకాలకు జనగామ జిల్లా వ్యాప్తంగా 1,78,843 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత వంటి పథకాల కోసం గత నెల 28 నుంచి ఈ నెల 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని 281 గ్రామ పంచాయతీలు, జనగామ మున్సిపాలిటీలో 311 గ్రామ, వార్డు సభలను నిర్వహించారు. జిల్లా మొత్తంగా 1,78,843 మంది, రేషన్‌కార్డు ఇతర అవసరాల కోసం 30,066 మంది దరఖాస్తులు అందజేశారు. ప్రతి 'ప్రజాపాలన' కేంద్రం వద్ద ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు భోజన విరామ సమయం మినహాయించి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ప్రస్తుతం జిల్లాలోని 12 మండల కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు జనగామ పట్టణ శివారు యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్లతో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. మండలానికి ఓ జిల్లా అధికారిని ప్రత్యేకంగా నియమించి డాటా ఎంట్రీని పర్యవేక్షిస్తున్నారు. దరఖాస్తుదారుడి వివరాలను ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేయాలనే అంశంపై జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య నేతృత్వంలో ఇది వరకే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియను కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్‌కుమార్, సుహాసిని వేర్వేరుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, సిబ్బందికి సూచనలు ఇస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా 'ప్రజాపాలన'లో అందిన దరఖాస్తులు..

మండలం	ఆరుగ్యారెంటీలు	రేషన్‌కార్డు
జనగామ అర్బన్	18205	3843
జనగామ రూరల్	13084	3437
బచ్చన్నపేట	14308	3859
నర్మెట	7684	2133
తరిగొప్పుల	5962	1563
చిల్పూరు	13796	3334
స్టేషన్ ఘన్‌పూర్	17,726	658
జఫర్‌గఢ్	14,101	63
రఘునాథపల్లి	17,808	3334
లింగాలఘనపురం	13,452	615
పాలకుర్తి	19,623	2019
దేవరుప్పుల	13,018	3412
కొడకండ్ల	10,076	1796
మొత్తం	1,78,843	30,066

జాతీయ స్థాయి యువజనోత్సవాలకు ఎంపిక

జనగామ చౌరస్తా, జనవరి 10 : జాతీయ స్థాయి యువజనోత్సవాలకు జిల్లా నుంచి ఇద్దరు యువకులు ఎంపికైనట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి(ఇన్‌చార్జి) కే రంగాచారి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యువజనోత్సవాల్లో స్టోరీ రైటింగ్, ఫొటోగ్రఫీ విభాగంలో ఉత్తమ ప్రతిభకనబర్చిన స్టేషన్ ఘన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన గొడుగు మనోహర్‌తో పాటు కొడకండ్ల మండలం మొండ్రాయికి చెందిన ఆలకుంట్ల దివ్య ఎంపికైనట్లు రంగాచారి పేర్కొన్నారు. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో వీరు పాల్గొంటారని ఆయన వెల్లడించారు.

'బీసీ బంధు' లబ్ధిదారులు యూనిట్ల వివరాలు అందించాలి

జనగామ చౌరస్తా, జనవరి 10 : 'బీసీ బంధు' పథకంలో రూ.లక్ష ఆర్థిక సాయం పొందిన వివిధ కుల వృత్తులకు చెందిన లబ్ధిదారులు 10రోజుల్లోగా వారు తీసుకున్న పనిముట్ల వివరాలను జిల్లా వెనుకబడిన తరగతుల కార్యాలయంలో అందజేయాలని ఆ శాఖ జిల్లా అధికారి బీ రవీందర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రూ.లక్ష ఆర్థిక సాయంతో తీసుకున్న యంత్రాల (పనిముట్లు) ఫొటోలతోపాటు వాటికి సంబంధించిన రసీదు పత్రాలను సమర్పించాలని ఆయన కోరారు. లేకుంటే రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద లబ్ధిదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

జనగామ చౌరస్తా, జనవరి 10 : జనగామ పట్టణం ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక వైట్ అండ్ వైట్ బట్టల దుకాణం వ్యాపారి గజ్జి మధు ఉచితంగా నూతన దుస్తులు పంపిణీ చేశారు. బుధవారం కళాశాల ఆవరణలో 350 మంది బాలికలకు దుస్తులు అందజేశారు. ఇందు కోసం సుమారు రూ.4 లక్షలు వెచ్చించినట్లు దాత మధు పేర్కొన్నారు. ఐదేళ్ల నుంచి కళాశాలలో చదివే బాలికలకు మధు దుస్తులు అందిస్తున్నారని కళాశాల అభివృద్ధి చైర్మన్ గట్టు వె